క్లుప్తంగా

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ



ఎల్.ఎన్.పేట: స్థానిక తహసీల్దార్‌గా ఆర్.అప్పలరాజు బుధవారం విధుల్లోకి చేరారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ బి.ఎస్.ఎస్.సత్యనారాయణ బదిలీపై సోంపేట మండలానికి వెళ్లారు. కవిటి తహసీల్దార్‌గా పనిచేస్తున్న అప్పలరాజు బదిలీపై ఇక్కడి వచ్చారు. కార్యాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఆర్టీసీ కాంప్లెక్స్ పనులు వేగవంతం



ఆర్టీసీ విశ్రాంత భవనం పనులను పరిశీలిస్తున్న నారాయణమూర్తి

పాతపట్నం: పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు బి.నారాయణమూర్తి అన్నారు. రూ.5 లక్షలతో జరుగుతున్న ఆర్టీసీ కాంప్లెక్స్ పనులను బుధవారం పరిశీలించారు. ప్రయాణికులకు తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యంతోపాటు విశ్రాంత భవనం పనులు చేపడుతున్నారు. పనులు నత్తనడకన జరుగుతుండంతో ఆర్టీసీ ఉన్నతాధికారులతో నారాయణమూర్తి మాట్లాడి పనులు వేగవంతం చేయాలని కోరారు. దీంతో ఆర్టీసీ అధికారులు స్పందించి విశ్రాంత భవనం పనుల్లో వేగం పెంచారు.

మురుగుకాలువల నిర్మాణం



మురుగు కాలువల నిర్మాణ పనులు చేపడుతున్న దృశ్యం

బూర్జ: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో సీసీ రహదారికి ఇరువైపులా మురుగు కాలువల (డ్రైనేజీలు) నిర్మాణ పనులు చేపడుతున్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరైన నిధులు వెచ్చించినట్లు వైస్సార్‌సీపీ నాయకుడు తొత్తడి సురేష్ తెలిపారు. సచివాలయ పంచాయతీ కార్యదర్శి కృపారాణి పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితునికి రూ.10 వేల ఆర్థికసాయం

పొందూరు: క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మండలంలోని అచ్చిపోలవలస గ్రామానికి చెందిన మర్రి పోలినాయుడుకు అదే గ్రామానికి చెందిన ప్రముఖ రచయిత, స్కూల్ అసిస్టెంట్ బొడ్డేపల్లి భూపతిరావు రూ.10 వేల ఆర్థికసహాయం బుధవారం అందించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మర్రి పోలినాయుడు ఇప్పటివరకు సుమారు రూ.20 లక్షల వరకు వ్యాధి కోసం ఖర్చు చేశాడు. వ్యాధి తీవ్రం కావడంతో మెడికల్ లీవ్‌లో ఉన్నారు. దీంతో జీతం రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని భూపతిరావు కోరారు. దాతలు అండగా నిలవాలని, సాయం చేయాలనుకురేవారు ఫోన్ నంబర్ 9618382901ను సంప్రదించాలన్నారు.

లెప్రసీ సర్వే పక్కాగా చేపట్టాలి

సారవకోట: ఈ నెల 26 నుంచి నిర్వహించనున్న లెప్రసీ సర్వే పక్కాగా చేపట్టాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ లక్ష్మీతులసి అన్నారు. మండలంలోని బుడితి పీహెచ్‌సీలో ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బందితో లెప్రసీ సర్వేపై బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రోజుకు 20 ఇళ్ల చొప్పున సర్వే చేపట్టాలని, వివరాలు ప్రత్యేకంగా కేటాయించిన యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. వైద్యులు భార్గవి, సాయితేజ, పారామెడికల్ ఆఫీసర్ వాన సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

పోలాకి: మండలంలోని డీఎల్‌పురం రెవెన్యూ పరిధిలో తోనంగిపేట వద్ద పోలీసులు జరిపిన దాడిలో నలుగురు జూదరులను అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ వి.సత్యనారాయణ తెలిపారు. రాత్రి 11 గంటల సమయంలో జూదం నిర్వహిస్తున్నట్లు వచ్చిన పక్కా సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అప్పటికే పలువురు జూదరులు అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. బెలమర, అప్పారావుపేట, ప్రకాశరావు, పిన్నింటిపేటకు చెందిన నలుగురు వ్యక్తులను అరెస్ట్‌చేసి వారినుంచి రూ.10వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

పొందూరు: మండలంలోని విద్యాశాఖలో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంఈఓ-2 పట్నాన రాజారావును ఏపీటీఎఫ్ నాయకులు కోరారు. బాధ్యతలు స్వీకరించిన రాజారావును బుధవారం ఏపీటీఎఫ్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంఈవో-2ను కలిసిన వారిలో మండల ఏపీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.రమణరావు, డి.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



జలుమూరు: మండల పరిషత్ సమావేశ మందిరంలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

యోగాసనాలతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని పలువురు వక్తలు తెలియజేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నరసన్నపేట, పాతపట్నం, ఆమదాలవలస నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, గ్రంథాలయాలు, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో యోగాసనాలపై బుధవారం అవగాహన కల్పించారు. యోగాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



పాతపట్నం: పాతపట్నం శాఖాగ్రంథాలయంలో యోగా శిక్షకులను సత్కరిస్తున్న దృశ్యం



హిరమండలం: ఓం శాంతి భవనంలో యోగాపై అవగాహన కల్పిస్తున్న బ్రహ్మకుమారీలు



కొత్తూరు: కొత్తూరులో యోగా చేస్తున్న ఉపాధి వేతనదారులు, ఏపీఓ ప్రేమలత, సర్పంచ్ పడాల కృష్ణవేణి, వైస్ ఎంపీపీ తులసీవరప్రసాదరావు



పోలాకి: ఈదులవలస మోడల్ స్కూల్‌లో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



నరసన్నపేట: నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



నరసన్నపేట: నడగాం స్కూల్లో విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు



ఎల్.ఎన్.పేట: యోగాసనాలు వేస్తున్న టెస్ సంస్థ విద్యార్థులు



సరుబుజ్జిలి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగాసానాలు వేస్తున్న అధ్యాపకులు



సారవకోట: మండల పరిషత్ సమావేశ మందిరంలో యోగాసనాలు వేస్తున్న అధికారులు, విద్యార్థులు



ఆమదాలవలస: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగా గురువులు లగుడు లక్ష్మి, లగుడు అప్పన్నను సత్కరిస్తున్న అధ్యాపకులు



మెళియాపుట్టి: తహసీల్దార్ కార్యాలయంలో యోగాసనాలు వేస్తున్న అధికారులు, విద్యార్థులు

సాగునీటి ఇబ్బందులు తొలగించాలి

ఆమదాలవలస రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సమావేశాన్ని ఎంపీపీ తమ్మినేని శారదమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. నారాయణపురం కాలువ ద్వారా పంటపొలాలకు సాగునీరు అందకపోవడంతో ప్రతీ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదని కొర్లకోట ఎంపీటీసీ సభ్యుడు అన్నెపు భాస్కరరావు తెలిపారు. ప్రతీ సమావేశానికి ఇరిగేషన్ శాఖకు సంబంధించిన ఏఈ హాజరుకాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. 104 వాహనం, అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, సబ్సిడీపై రైతులకు విత్తనాలు, ఎరువులు పంపిణీ, విద్యుత్ స్తంభాల ఏర్పాటు తదితర సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ బెండి గోవిందరావు, వైస్ ఎంపీపీ మానుకొండ ధనలక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



ఇరిగేషన్ ఏఈ రాకపోవడంపై ప్రశ్నిస్తున్న సభ్యులు

కలెక్టర్ దృష్టికి కిడ్నీ రోగుల సమస్యలు



కిడ్నీ రోగులతో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ తులసీవరప్రసాదరావు

కొత్తూరు: మండలంలోని దిమిలి గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నవారి సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లానని కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. దిమిలిలో కిడ్నీ వాధితో బాధపడుతున్నవారిని పరామర్శించినట్లు చెప్పారు. గ్రామంలో 20 మందికి పైబడి బాధితులున్నారన్నారు. కిడ్నీ రోగులకు ప్రభుత్వం అందిస్తున్న పింఛన్‌తోపాటు డయాలసిస్ కోసం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లానన్నారు. కిడ్నీ రోగులకు ప్రభుత్వం పలు అన్నిరకాలుగా సాయంతోపాటు వైద్య సేవలు అందిస్తున్నారని, దిమిలికి చెందిన బాధితులకు వర్తించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి అన్ని విధాలుగా ఆదుకుంటారని ధైర్యం చెప్పామన్నారు.

జగనన్న సురక్ష విజయవంతం చేయాలి

మెళియాపుట్టి: జూలై 1 నుంచి 28వ తేదీ వరకు జగనన్న సురక్ష ద్వారా ప్రతి ఇంటికీ వెళ్లి వారికి కావలసిన పత్రాలు అందజేసేలా.. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేయాలని ఎంఎల్ఓ రేవంత్ అన్నారు. పట్టుపురం సచివాలయంలో ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బందితో బుధవారం సమీక్షించారు. గ్రామ వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి, కావాల్సిన ధ్రువపత్రాలను షెడ్యూల్‌లోపే వారికి అందించాలన్నారు.

సరుబుజ్జిలి: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని పురుషోత్తపురం గ్రామ సచివాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

హిరమండలం: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ బొడ్డేపల్లి శైలజ అన్నారు. కొండరాగోలు, గులుమూరు సచివాలయాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

పాతపట్నం: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ సచివాల మండల కన్వీనర్ ఏనుగుతల సూర్యం అన్నారు. మండల పరిషత్ కార్యాలయం, చంగుడి గ్రామ సచివాలయ కార్యాలయంలో సమావేశాలు నిర్వహించారు.

ఆమదాలవలస: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆమదాలవలస పట్టణంలోని శారద కల్యాణ మండపంలో గురువారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం. రవిసుధకార్ బుధవార ఒక ప్రకటనలో తెలిపారు. స్పీకర్ తమ్మినేని సీతారాం ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు.

మత్స్య, కూర్మావతారాల్లో జగన్నాథుడు

హిరమండలం/ఎల్.ఎన్.పేట/సారవకోట/నరసన్నపేట: హిరమండలంలో గల జగన్నాథస్వామి ఆలయ పారంగణంలోని రథయాత్ర ఉత్సవాల్లో భాగంగా బుధవారం పినతల్లి మందిరం వద్ద జగన్నాథుడు మత్స్య, కూర్మావతారాల్లో భక్తులకు దర్శమిచ్చారు. స్వామివారి అలంకరణ ఆకట్టుకుంది. ప్రత్యేక పూజలు నిర్వహించారు. సారవకోట మండలంలోని అవలింగి జగన్నాథస్వామిని కూర్మవతారంలో అలంకరించారు. నరసన్నపేట వేంకటేశ్వరాలయంలో జగన్నాథస్వామి మత్స్యావతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.



నరసన్నపేట: మత్స్యావతారంలో ఉన్న జగన్నాథస్వామి

డిగ్రీలో నూతన విద్యా విధానం అమలు

నరసన్నపేట: ఈ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ కళాశాలలో నూతన విద్యా విధానంలో తరగతులు నిర్వహించనున్నామని ప్రిన్సిపాల్ లత బుధవారం తెలిపారు. ఇకనుంచి నాలుగేళ్ల డిగ్రీ చదవాల్సి ఉంటుందన్నారు. నాలుగేళ్లు పూర్తిచేస్తే వారికి డిగ్రీ హనర్స్‌గా గుర్తించడం జరుగుతుందన్నారు. మొదటి సంవత్సరం పూర్తిచేస్తే సర్టిఫికెట్ కోర్సు, రెండేళ్లు పూర్తి చేస్తే డిప్లమా, మూడేళ్లు పూర్తిచేస్తే డిగ్రీగా పరిగణించి సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి నాలుగు రకాల కోర్సులు అందుబాటులో ఉంటాయన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గమనించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులను చేర్పించాలని కోరారు. నరసన్నపేట కళాశాలలో నిష్ణాతులైన అధ్యాపకులు ఉన్నారని, పూర్తిసౌకర్యాలు ఉన్నాయన్నారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ ఉన్నాయన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పూర్వ ప్రాథమిక విద్య పక్కాగా నిర్వహించాలి

సారవకోట: అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక (ప్రీ స్కూల్) విద్య పక్కాగా నిర్వహించాలని సారవకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ సి.హెచ్.కామాక్షి సూచించారు. బుధవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సారవకోట, జలుమూరు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కొత్తగా జలుమూరు మండలం సారవకోట ఐసీడీఎస్ ప్రాజెక్టులో చేర్చారని, రెండు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలన్నారు. కేంద్రాలకు వచ్చే పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య బోధించాలని సూచించారు. వచ్చే నెల నుంచి గర్భిణులు, బాలింతలకు టీహెచ్ఆర్ అందజేయనున్నారని, లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందించేలా చూడాలన్నారు. సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవినాగ్ పుట్టినరోజు



చిరంజీవినాగ్‌కు కేక్ తినిపిస్తున్న తల్లిదండ్రులు స్పీకర్ తమ్మినేని సీతారాం, వాణి

- శుభాకాంక్షలు తెలిపిన నాలుగు మండలాల, మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు
- ఆమదాలవలసలో భారీగా బైక్ ర్యాలీ



చిరంజీవినాగ్‌ను అభినందిస్తున్న మహిళా నాయకులు



బైక్ ర్యాలీలో పాల్గొన్న చిరంజీవినాగ్, పార్టీ శ్రేణులు

ఆమదాలవలస: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, స్పీకర్ తనయుడు తమ్మినేని చిరంజీవినాగ్ (నాని) పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమదాలవలస పట్టణంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడ నుంచి బైక్‌లపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఆమదాలవలస మున్సిపాలిటీ, పొందూరు, బూర్జ, సరుబుజ్జిలి, ఆమదాలవలస మండలాల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, పలువురు ఎంపీటీసీలు ఆముదాలవలసలోని తమ్మినేని ఇంటికి చేరుకుని చిరంజీవినాగ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ శ్రేణుల సమక్షంలో చిరంజీవినాగ్ కేట్ కట్ చేశారు. స్పీకర్ క్యాంపు కార్యాలయం వద్ద తల్లిదండ్రులు స్పీకర్ తమ్మినేని సీతారాం, వాణీసీతారాం సమక్షంలో నాని కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆమదాలవలస మున్సిపల్ మాజీ వైస్ ఫ్లోర్ లీడర్ ఎ.ఉమామహేశ్వరరావు శ్రీకాకుళంలోని వికలాంగుల గృహంలో అన్నదాన కార్యక్రమంతోపాటు రొట్టెలు, స్వీట్లు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, ముఖ్య నాయకులు కె.వి.జి.సత్యనారాయణ, బోర గోవిందరావు, ఖండాపు గోవిందరావు, ఎస్.నాగేశ్వరరావు, కొంచాడ రమణమూర్తి, జె.కె.వెంకటేశ్వరరావు, పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై చైతన్యం



జలుమూరు: క్విజ్ విజేతలతో ఎస్‌బీఐ మేనేజర్ వెంకటరమణ, ఎంఈఓ మాధవరావు



నరసన్నపేట: ప్రతిభ చూపిన విద్యార్థులతో ఉపాధ్యాయులు, యూనియన్ బ్యాంకు సిబ్బంది



పాతపట్నం: విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న యూనియన్ బ్యాంక్ మెజేజర్ రవికుమార్, హెచ్ఎం శ్రీధర్



హిరమండలం: హిరమండలంలో క్విజ్ పోటీలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



కొత్తూరు: క్విజ్ విజేతలకు నగదు, ప్రశంసాపత్రాలను అందిస్తున్న యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజశేఖర్, ఉపాధ్యాయులు



సారవకోట: క్విజ్ విజేతలతో యూనియన్ బ్యాంకు మేనేజర్ గుండ ప్రసాద్, ఉపాధ్యాయులు

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచనల మేరకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బ్యాంకు సేవలు, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. నరసన్నపేట, ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాల్లోని మండల కేంద్రాల్లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బుధవారం మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు వరుసగా రూ.5వేలు, రూ.4వేలు, రూ.3వేలు నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు ఈ నెల 28న జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారు.

– సాక్షి నెట్‌వర్క్

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఆమదాలవలస రూరల్: వ్యవసాయ సేవల కోసమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా కేంద్రాలను నెలకొల్పినట్లు డీసీసీబీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు అన్నారు. మండలంలోని కణుగులవలస ఆర్‌బీకేలో రైతులకు సబ్సిడీపై వరి విత్తనాలను బుధవారం పంపిణీ చేశారు. గ్రామాల్లోనే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. సచివాలయాల మండల కో ఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్, పంచాయతీ కార్యదర్శి సీపాన హరీష్, వీఏఏ పి.సంతోష్, రైతులు పాల్గొన్నారు.



విత్తనాలు పంపిణీ చేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ నారాయణరావు

విత్తన బంతులతో మొలక శాతం మెరుగు



రైతులకు శిక్షణ ఇస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

పొందూరు: వరి విత్తనాలను విత్తన బంతులుగా తయారు చేసి పొడి నేలలో నేరుగా 25 సెంటీమీటర్ల దూరంలో గుంతలు తీసి కొద్దిగా ఘనజీవామృతం వేసి నాటాలని ప్రకృతి వ్యవసాయం నార్త్ కోస్టల్ రీజన్ శిక్షణ అధికారులు ప్రకాష్‌రావు, హేమసుందరరావు తెలిపారు. మండలంలోని తోలాపిలో బుధవారం రైతులకు వరి విత్తనాలు నాటడంపై శిక్షణ ఇచ్చారు. ఈ విధంగా విత్తనాలను నాటడం వల్ల మొక్క ఏపుగా పెరిగి చీడపీడలను తట్టుకుంటుందన్నారు. మాస్టర్ ట్రైనర్ కృష్ణ, రైతులు పాల్గొన్నారు.